# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | గురువారం, 11 - జూలై - 2024 | సంపుటి : 16 | సంచిక : 355 | పేజీలు 06 | వెల : 6/-


## ఆ వార్తలు రాసేటప్పుడు మీడియా జాగ్రత్తగా ఉండాలి : హైకోర్టు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :




ఫోన్ ట్యాపింగ్ పై సిజె ధర్మాసనం విచారణ చేపట్టింది. జడ్జిలు, వాళ్ల కుటుంబ సభ్యుల పేర్లు మీడియాలో ప్రసారం చేయొద్దని ధర్మాసనం పేర్కొంది. కొన్ని పత్రికలు జడ్జి పేరు, మొబైల్ నంబర్ ప్రచురించినట్లు హైకోర్టు తెలిపింది. ఫోన్ ట్యాపింగ్ పై మీడియా సంయమనం, బాధ్యతో వ్యవహరించాలని, ఫోన్ ట్యాపింగ్ కేసు వార్తలు రాసేటప్పుడు మీడియా జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే ప్రతివాదులు కౌంటర్ దాఖలు చేశారని. అందుకే ప్రస్తుతానికి ఎలాంటి ఆదేశాలు ఇవ్వాలనుకోవడం లేదని వివరించింది. ఇప్పటికే ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిందని, విచారణ జరుగుతోందని, నిందితులను అరెస్టు చేశామని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. పలువురు పోలీసు అధికారులు ఫోన్లు సైతం ట్యాపింగ్ చేసినట్లు ప్రభుత్వం కౌంటర్ ఇచ్చింది.

# భూసేకరణలో మానవీయత ఉండాలి

### త్రిబుల్ ఆర్ అంతటికీ ఒకే నెంబర్

### అటవీ భూములకు ప్రత్యామ్నాయం

### కలెక్టర్లకు సీఎం ఆదేశాలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

జాతీయ రహదారులకు భూసేకరణ విషయంలో మానవీయ కోణంలో వ్యవహరించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. నిబంధనల ప్రకారం ఎంత ఎక్కువ పరిహారం వస్తుందో ఆమేరకు రైతులకు దక్కేలా చూడాలని చెప్పారు. బుధవారం రాష్ట్రంలో భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) పరిధిలో రహదారుల నిర్మాణానికి ఎదురవుతున్న సమస్యలపై డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం నుంచి సహకారం ఉన్నా, భూసేకరణ ఎందుకు ఆలస్యమవుతోందని సీఎం ప్రశ్నించారు. భూములకు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ధరలు తక్కువగా ఉండడం, మార్కెట్‌లో ధరలు అధికం కావడంతోనే భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకు రావడం లేదని సీఎం ప్రశ్నకు కలెక్టర్లు బదులిచ్చారు. ఇందుకు




స్పందించిన సీఎం తరతరాలుగా వస్తున్న భూములను రైతులు శాశ్వతంగా కోల్పోతున్నారనే విషయాన్ని గుర్తించాలన్నారు. కలెక్టర్లు రైతులను పిలిచి నేరుగా మాట్లాడి వారిని ఒప్పించాలని సూచించారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం, ఉత్తర భాగం వేర్వేరుగా చూడొద్దనీ, ఆ రెండింటికి కలిపి ఒకే నెంబర్ కేటాయించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరగా, ఆయన సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినట్టు సీఎం తెలిపారు. ఆ ప్రక్రియకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ విషయంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు, ఎన్‌హెచ్‌ఏఐ మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదుర్చుకోవాల్సి ఉంటుందని అధికారులు చెప్పారు. వెంటనే దానిని పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో భూసేకరణలో ఉన్న ఆటంకాలపై సీఎం ఆరా తీశారు. అలైన్‌మెంట్ విషయంలో పొరపడి కొందరు రైతులు కోర్టును ఆశ్రయించారనీ, దాంతో హైకోర్టు స్టే ఇచ్చిందని యాదాద్రి-భువనగిరి కలెక్టర్ హన్మంత్ కె.జెండగే తెలిపారు. స్టే తొలగింపునకు వచ్చే శుక్రవారం నాటికి కౌంటర్ దాఖలు చేయాలని కలెక్టర్‌కు, సీఎం సూచించారు. నాగ్‌పూర్-విజయవాడ కారిడార్‌లో ఖమ్మం జిల్లాలో భూ సేకరణ పరిస్థితి ఏమిటని సీఎం అడిగారు. ఖమ్మం సమీపంలోని విలువైన భూముల గుండా రహదారి పోతుందనీ, పరిహారం విషయంలో రైతులను ఒప్పిస్తున్నామని ఖమ్మం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. తల్లాడ-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ రహదారి పనులు సాగుతున్న కారణంగా, ప్రస్తుత ఖమ్మం నుంచి అశ్వారావుపేట వరకు ఉన్న జాతీయ రహదారిని రాష్ట్ర రహదారిగా

మిగతా 6లో..

# ఇది యుద్ధానికి సమయం కాదు.. మోదీ

**వియన్నా :** ప్రధాని నరేంద్రమోదీ బుధవారం ఆస్ట్రియాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆ దేశ చాన్స్‌లర్ కర్ల్ నెహమ్మార్‌తో భేటీ అయ్యారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంపై ఇరువురు నేతలు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా పశ్చిమ ఆసియా, ఉక్రెయిన్ సంక్షోభాలు చర్చకు రాగా, ఇది యుద్ధానికి సమయం కాదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉక్రెయిన్, రష్యా శాంతి ప్రక్రియలో భారత్ ఎంతో ప్రధానమైనదని, అది శక్తివంతమైన ప్రభావవంతమైన పాత్రను పోషించగలదని ఆస్ట్రియన్ చాన్స్‌లర్ కర్ల్ నెహమ్మార్ అన్నారు. అదే సమయంలో తమ దేశం తటస్థ విధానాన్ని అవలంబిస్తుందని అన్నారు. కాగా, 41 ఏండ్ల తర్వాత తొలిసారిగా భారత ప్రధాని ఆస్ట్రియాలో పర్యటించారని, అలాగే ఇరు దేశాల మధ్య దైపాక్షిక బంధం ప్రారంభమై 75 ఏండ్లు పూర్తయ్యాయని తెలిపారు.



# డీజీపీగా జితేందర్

### హోంశాఖ ప్రత్యేక కార్యదర్శిగా రవిగుప్తా

### బాధ్యతలు స్వీకరించిన ఇరువురు అధికారులు

### నేర రహిత రాష్ట్రమే లక్ష్యం : డీజీపీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు(డీజీపీ)గా జితేందర్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో ప్రస్తుత డీజీపీ డాక్టర్ రవిగుప్తాను రాష్ట్ర హోం శాఖ ప్రత్యేక కార్యదర్శిగా బదిలీ చేసింది. రాష్ట్ర డీజీపీగా ఆరు నెలల కిందట రవిగుప్తాను నియమిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అప్పటి డీజీపీ అంజన్‌కుమార్ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఆయన్ను ఆ పదవి నుంచి ఈసీ తప్పించిన సంగతి విదితమే. ఆయన స్థానంలో రవిగుప్తా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పుడు ఆయన స్థానంలో జితేందర్ డీజీపీగా నియమితులయ్యారు. ఆయన బుధవారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో డీజీపీ కార్యాలయానికి చేరుకుని డాక్టర్ రవిగుప్తా నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన డీజీపీ జితేందర్‌కు సీనియర్ ఐపీఎస్ అధికారులు సంజయ్‌కు మార్ జైన్, షికాగోయల్, శివధర్‌రెడ్డి, వి.వి.శ్రీనివాసరావు, అభిలాష బిస్త్, స్వాతిలక్రా, సుమతితో పాటు నగర పోలీసు కమిషనర్లు శ్రీనివాస్ రెడ్డి, అవినాష్ మహంతి, తరుణ్‌జోషి, తదితర అధికారులు అభినందనలు తెలిపారు. 1992 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన జితేందర్ పంజాబ్ రాష్ట్రం జలంధర్‌కు చెందిన వారు. ఐపీఎస్ శిక్షణ పూర్తయ్యాక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు ఎంపికయ్యారు.



# సాగుదారులకే భరోసా

### రైతుభరోసా అమలుపై మెజార్టీ అభిప్రాయం

### ఖమ్మం కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లా విస్తృత సమావేశం

### పూర్తిస్థాయి బడ్జెట్ సమయంలో విధివిధానాలు : భట్టి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఎవరైతే భూమి సాగు చేస్తున్నారో.. ఎన్ని ఎకరాలు సేద్యం చేస్తున్నారో.. అంత మొత్తానికి 'రైతుభరోసా' ఇవ్వాలని.. కౌలు రైతా? పట్టేదారా? అనేదానితో నిమిత్తం లేకుండా పంట పెట్టుబడి సహాయం చేయాలని మెజార్టీ అభిప్రాయం వెల్లడైంది. 'రైతుభరోసా'పై ఉమ్మడి ఖమ్మం జిల్లా విస్తృత సమావేశం ఖమ్మం ఐడీవోసీలో బుధవారం నిర్వహించారు. 'రైతుభరోసా' క్యాబినెట్ సబ్ కమిటీ కన్వీనర్, ఉప ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి మల్లు భట్టివిక్రమార్క, సభ్యులు వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశం మూడు గంటలపాటు కొనసాగింది. వందలాది మంది రైతులు, రైతుసంఘాల నేతలు, రైతు ప్రతినిధులు, లాయర్లు, డాక్టర్లు, శాస్త్రవేత్తలు, జర్నలిస్టులు, వివిధ వర్గాలకు చెందిన అనేక మంది ఈ సమావేశంలో తమ అభిప్రాయాలను వెల్లడించారు.

### సాగుదారులందరికీ 'భరోసా' ఇవ్వాలి

ఎవరైతే సేద్యం చేస్తున్నారో.. ఎంత మొత్తం సాగు చేస్తున్నారో.. అన్ని ఎకరాలకూ 'రైతుభరోసా' పంట పెట్టుబడి సహాయం అందించాలని మెజార్టీ రైతులు, రైతుసంఘాల నేతలు తదితరులు అభిప్రాయపడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు 2011లో కౌలుదారీ చట్టాన్ని అమలు చేశారని, దాన్ని యథాతథంగా అమలు చేయాలని తెలంగాణ రైతుసంఘం నాయకులు కోరారు. ఆ తర్వాత పది ఎకరాలకు కటాఫ్ విధిస్తే మంచిదని మెజార్టీ రైతులు అభిప్రాయపడ్డారు. ఇవేవీ లేకుండా పంట ఉత్పత్తులపై బోనస్, గతంలో లాగా మెరుగైన పంట దిగుబడి సాధించేందుకు ప్రోత్సాహకంగా ఎరువులు, క్రిమిసంహారక మందులు, డ్రిప్ ఇరిగేషన్, పైపులైన్లు, వ్యవసాయ యంత్ర పరికరాలకు సబ్సిడీ ఇవ్వాలని కోరారు. రైతుభరోసా, రైతుబీమాతో పాటు పంటనష్ట పరిహారం కూడా చెల్లించాలని కొందరు అడిగారు.




### కౌలుదారులకు ఎలా చెల్లించాలి : భట్టి

కౌలు రైతులకు ఎలా చెల్లించాలని మల్లు భట్టివిక్రమార్క రైతులను ప్రశ్నించారు. 2011 కౌలుదారీ చట్టాన్ని ఆచరణలో పెడితే ఇది సాధ్యమని తెలంగాణ రైతుసంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు సూచించారు. కౌలుదారునికి పంటలపై బోనస్ ఇవ్వాలని కొందరు, ఎరువులు, క్రిమిసంహారక మందులకు సహాయం చేయాలని మరికొందరు వివరించారు. ఏడాది కాలపరిమితితో కౌలు రాయించుకునే విధానాన్ని అమలు చేయాలని ఇంకొందరు అభిప్రాయపడ్డారు.

### పూర్తిస్థాయి బడ్జెట్ సమయంలో రైతుభరోసా విధివిధానాలు: భట్టి

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టాల్సి వచ్చిందని భట్టి గుర్తుచేశారు. కేంద్రం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత రాష్ట్రానికి వచ్చే నిధులకు అనుగుణంగా త్వరలోనే పూర్తిస్థాయి బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతుందన్నారు. దీనికి ముందే విధివిధానాల రూపకల్పనపై ప్రభుత్వం క్యాబినెట్ సబ్‌కమిటీని తాను (భట్టి) కన్వీనర్‌గా, మంత్రులు తుమ్మల, పొంగులేటి, శ్రీధర్‌బాబు సభ్యులుగా ఈ కమిటీ పనిచేస్తుందన్నారు.

# ముస్లిం మహిళలూ భరణానికి అర్హులే



తీవ్రంగా ప్రభావితం చేసే ఒక తీర్పులో సుప్రీం కోర్టు సిఆర్‌పిసి సెక్షన్ 125 కింద ముస్లిం మహిళ తన భర్త నుంచి భరణం కోరవచ్చునని స్పష్టం చేసింది. 'మత తటస్థ' నిబంధన మతంతో ప్రమేయం లేకుండా వివాహిత మహిళలు అందరికీ వర్తిస్తుందని కోర్టు తెలియజేసింది. 1986 ముస్లిం మహిళల (విడాకులపై హక్కుల పరిరక్షణ) చట్టానికి సెక్యులర్ చట్టంపై ఆధిపత్యం లేదని న్యాయమూర్తులు బివి నాగరత్న, అగస్టిన్ జార్జి మసీహ్‌తో కూడిన ధర్మాసనం తెలిపింది. భరణం అనేది వితరణ కాదని, కానీ వివాహిత మహిళల అందరి హక్కు అని బెంచ్ స్పష్టం చేసింది. 'సెక్షన్ 125 మహిళలు అందరికీ వర్తిస్తుందనే ప్రధాన నిర్ణయంతో క్రిమినల్ అప్పీల్‌ను మేము ఇందుమూలంగా కొట్టివేస్తున్నాం' అని జస్టిస్ నాగరత్న తీర్పు వెలువరిస్తూ తెలియజేశారు. ఇద్దరు న్యాయమూర్తులు విడివిడిగానే అయినా ఏకీభవించే తీర్పులు వెలువరించారు. భరణం కోసం

మిగతా 6లో..

## ఆర్థిక సహాయం అందజేత



టైమ్స్ అఫ్ వార్త బిక్కనూర్

భిక్కనూర్ మండలంలోనీ కచాపూర్ గ్రామ పంచాయతీ కార్మికురాలు బండారి పెద్ద సిద్దవ్వ కుటుంబ సబ్యులకు గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ బిక్కనూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ మండల ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ బిక్కనూర్ మండల అధ్యక్షుడు బండి శ్యామ్ కుమార్, ఉపఅధ్యక్షుడు గోస్లె సిద్దరములు,కార్యదర్శి సత్తురి స్వామి, కే.లింగం జవీడ్, రాజేష్, పెంటన్న రమేష్,సిద్దరములు,సురేందర్,గంగయ్య, పెద్దిరాజు, అనురాధ,చిన్నసిద్దవ్వ,మైసవ్వ, ప్రశాంత్ మండల గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు..

## ఆపదలో ఆదుకున్న యువకుడు



టైమ్స్ ఆఫ్ వార్త భిక్కనూర్

బిక్కనూర్ మండలంలోని కంచర్ల గ్రామానికి చెందిన మెజీషియన్ సంతోష్ ఆపదలో ఉన్న వ్యక్తిని ఆదుకున్నాడు.అతను ఆసుపత్రికి బైక్‌పై వెళుతుండగా పెట్రోలు అయి పోయింది.బైకులపై వెళు న్న వారిని ఆపే ప్రయత్నం చేస్తున్నారు.అటు నుంచి వస్తున్న సంతోష్ గమనించి ఆపారు.తన బైక్ పై ఎక్కించుకొని పెట్రోల్ పంపు వద్దకు వెళ్లి పెట్రోల్ ఇప్పించి ఖర్చులకు డబ్బులు కూడా ఇవ్వడం జరిగింది.ఆపదలో ఆదుకున్నందుకు అతనికి ధన్యవాదాలు తెలిపారు..


## పాఠశాలలో వనమహోత్సవం



టైమ్స్ అఫ్ వార్త. మెండోరా

జూలై 10) దూదిగాం బుస్సాపూర్ పోచంపాడు గ్రామాల్లలో మెండోరా మండల్ ఎంపీడీవో శ్రీమతి వనజ స్పెషల్ అధికారి రాజ్ నరసయ్య గ్రామాల సెక్రటరీ భోజన్న శ్రీనివాస్ భూమ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీమతి పద్మ పోచంపాడు ఫీల్డ్ అసిస్టెంటు పాష ఆధ్వర్యంలో మొక్కలు నాటి. మొక్కలు వల్ల వచ్చే లాభాలు ఆవశ్యకత విద్యార్థులకు వివరించినారు మొక్కలు నాటడం ముఖ్యం కాదు నాటి నీరు పోసి కాపాడవలసిన బాధ్యత మనందరిని ప్రత్యేకంగా తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో దూదిగం రాజీవ్ నగర పాఠశాలలో పూల మొక్కలు నాటి నాటినారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సునీత కరుణ ఉపాధ్యాయ బృందం శ్రీమతి సునీత కరుణ మరియు సామాజిక కార్యకర్త జ్ఞాని గ్రామాల పనికి ఉపాధి పథకం ప్రజలు పాల్గొన్నారు

## సాలూర ఎత్తిపోతల పథకం ప్రారంభం..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సాలూర మండల కేంద్రంలో ఎత్తిపోతల పథకం ప్రారంభించారు.బుధవారం గ్రామంలోని రైతులు అందరు కలిసి సమావేశం నిర్వహించి తీర్మానించుకుని ప్రారంభించారు.ఈ లిఫ్ట్ ఇరిగేషన్ కింద 1600 ఎకరాలు పంట పొలాలు జరుగుతుందని,గొలుసు కట్టు చెరువులు ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు.లిఫ్ట్ ఇరిగేషన్ గ్రామానికి,రైతులకు రెండు పంటలు పండించుకోవడానికి ఉపయోగకరంగా,అందరూ నీటిని వృధా చేయకుండా పంటలు పండించుకోవాలని కమిటీ అధ్యక్షులు సురేష్ పటేల్ సూచించారు.ఈ సందర్భంగా ఎత్తి పోతల పథకాన్ని మరమ్మత్తులు చేపట్టినందుకు గాను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అల్లే రమేష్,నాగరాజు,కందిమల్ల లక్ష్మణ్,డిస్కో సాయిలు,ఆర్టీసీ భూమయ్య,బుద్దె లక్ష్మణ్,సాయిరెడ్డి,సాయన్న,మామిడి బసంత్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రూప్-2,గ్రూప్-3 ఉచిత కోచింగ్ ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అహ్మదీ బజార్‌లో గల ఉర్దూ ఘర్ లో గ్రూప్ -2, గ్రూప్-3 అభ్యర్థులకు ఉచిత కోచింగ్ తరగతులు ప్రారంభం అయ్యాయని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి తెలిపారు. గ్రూప్-2 లో 783 పోస్టులు, గ్రూప్-3 లో పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయనుందని, వీటికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిపుణులైన అధ్యాపకుల ద్వారా గ్రూప్స్ పరీక్షల శిక్షణ అందించబడుతోందని తెలిపారు.శిక్షణ తరగతులు ప్రతిరోజు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు 45 రోజుల పాటు కొనసాగుతాయని తెలిపారు.ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని,మరిన్ని వివరాల కోసం ఫోన్ నంబర్లు99489-56994,97003-51786 లకు సంప్రదించాలని సూచించారు.

# అమ్మ పేరుమీద ప్రతి ఒక్కరు మొక్క నాటాలి

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



అమ్మ పేరు మీద ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పిలుపునిచ్చారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు మార్వాడి గల్లీలో బిజెపి నగర శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా ఆయన మొక్కలు నాటిన అనంతరం మాట్లాడుతు పర్యావరణం అంటేనే భూమి, నీరు, గాలి, చెట్లు, జీవజంతు జాతుల రూపంలో మన చుట్టూ ఉన్న ప్రకృతి అని ఇదే మానవ మనుగడకు, అభివృద్ధికి అత్యంత అవశ్యకం అని, అటువంటి పర్యావరణం మొత్తం కాలుష్యం అవుతుందని హిందూ సంస్కృతి ప్రకారం సౌర శక్తిని సూర్యదేవునిగా, జలాన్ని గంగాదేవిగా కొలుస్తూ చెట్లను కూడా పూజించే సంస్కృతి మన భారతదేశంలోనే ఉందని ఆయన చెప్పారు. ఔషాద గుణం ఉన్న చెట్లు అరటి,రావి,తులసి,మర్రి,మామిడి, వేప వంటి చెట్లు పెరట్లో పెట్టుకొని పూజించేవాళ్ళం అని, కానీ నేడు వాటిని పూజించడానికి గుడికి వెళ్ళసిన పరిస్థితి ఉందని,కాలుష్య నివారణకు,పర్యావరణ పరిరక్షణకు ఆర్ఎస్ఎస్ వంటి సంస్థలు పెరుగుతున్న జనాభా,తరుగుతున్నా ఉత్పాదకత మానవ జాతి మనుగడకే ప్రమాదం అని దీని ప్రభావం పర్యావరణం పై పడుతుందని 2018 సంవత్సరం ఆగస్టు 15 నుంచి 22 వరకు దేశ రాజధాని ఢిల్లీలో 10 లక్షలకు పైగ నీడనిచ్చే,ఔషాద మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమ్మ పేరు మీద మొక్క నాటలని పిలుపునివ్వడం జరిగిందని,పట్టణాలలో నానాటికి కాలుష్యం పెరిగిపోతుందని భవిష్యత్ తరాల మన పిల్లలు బాగుండాలన్నా కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించాలన్న మొక్కలు నాటి వాటిని సంరక్షించడం అనేది చాలా ముఖ్యం అని,అడవులను కాపాడుకోవలిసిన బాధ్యత,చెట్లను పెంచే బాధ్యత ప్రతి పౌరుడు తీసుకున్న రోజే మనం ఈ కాలుష్యన్ని నివారించి పర్యావరణాన్ని కాపాడుకోగాలుగుతామని,ఈ 75వ వన మహోత్సవం సందర్భంగా మనం అందరం ఒక ప్రతిజ్ఞ తీసుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని వాటి సంరక్షనను ఒక ఉద్యమంల చేపట్టి పర్యావరణాన్ని కాపాడుదాం అని పిలుపునిచ్చారు.వృక్షన్ని మనము కాపాడితే వృక్షాలు మనల్ని కాపాడుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మి నారాయణ,కార్పొరేటర్లు మాస్టర్ శంకర్, పంచ రెడ్డి శ్రీధర్,మల్లేష్ గుప్తా,బిజెపి నాయకులు బద్దం కిషన్, ఆనంద్,మఠంపవన్,భాస్కర్,హరీష్ రెడ్డి, కృష్ణ, పల్నాటి కార్తీక్, విశ్వ సాయి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్కీమ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి...

### కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేటి ప్రభుత్వం అమలు చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం డిమాండ్స్ డే కార్యక్రమంలో భాగంగా సీఐటీయూ పిలుపు మేరకు బోధన్, సాలూర మండలాల అంగన్వాడీ టీచర్లు,హెల్పర్స్,ఆశ వర్కర్లు ,తమ డిమాండ్లు పరిష్కరించాలని ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డిఓ రాజేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏషాల గంగాధర్ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా ఉన్న స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో తగిన శ్రద్ధ వహించడం లేదని వెంటనే కార్మికవర్గల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు పూర్తిస్థాయిలో బడ్జెట్ ను విడుదల చేయాలని కోరారు. ప్రతినెల 1 నుండి 5లోపు వేతనాలు అందిస్తూ నెలకు 26 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. టీచర్స్ రిటైర్మెంట్స్ కు ఐదు లక్షలు, ఆయాకు 3 లక్షల రూపాయలు ఇచ్చి, పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని కోరారు. దేశవ్యాప్తంగా ఖాళీ ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సంబంధంలేని అనేక సర్వే పనులను అప్పజెప్పి మానసికంగా వేధింపులకు గురి చేయడం సరికాదన్నారు. దేశవ్యాప్తంగా నాలుగు లేబర్ కార్డులను వెంటనే రద్దు చేయాలన్నారు. అందరికీ పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. గతంలో 24 రోజులు సమ్మె చేసిన సందర్భంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో బోధన్ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు విక్టోరియా రాణి, ఉపాధ్యక్షురాలు రేణుక, సవిత, జంబిశెట్టి లక్ష్మి, శిరీష, జమున, లక్ష్మి, కమల, గోదావరి, బాలవ్వ, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ బోధన్ రెవిన్యూ డివిజన్ అధ్యక్షురాలు రాజేశ్వరి కార్యదర్శి దివ్య, సుధా, సుజాత, యాస్మిన్, వీరమణి, షబానా, కవిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్ కు ఘన నివాళి

### వేల సంఖ్యలో హాజరైన ప్రజా ప్రతినిధులు,

### ప్రముఖులు, అభిమానులు, శ్రేయోభిలాశులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాజకీయ దురంధరుడు రాజ్యసభ సభ్యుడు ధర్మపురి శ్రీనివాస్ ద్వాదశ దిన కర్మ బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రగతి మున్నూరు కాపు కళ్యాణమండపంలో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుటుంబ సభ్యులు, పెద్ద కుమారుడు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ధర్మపురి సంజయ్, ఎంపీ ధర్మపురి అరవింద్, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, బిజెపి, కాంగ్రెస్ నాయకులు పాల్గొని డిఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ ద్వాదశదినకర్మకు జిల్లా వ్యాప్తంగా డీఎస్ అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## ఒకే బెడ్డుపై ఇద్దరు రోగులు...

### ఇది జిల్లా ఆసుపత్రి తీరు...

### రోగులకు తప్పని తిప్పలు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో సరిపడు బెడ్‌లు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఆసుపత్రిలో రోగులకు బెడ్లు లేకో పోవడంతో ఒక్కో బెడ్డుపై ఇద్దరిద్దరి రోగులకు చికిత్సనందిస్తున్నారు.ఒకే బెడ్ పై ఇద్దరు రోగులను పడుకో బెట్టి గ్లూకోజ్ బాటిళ్ళను ఎక్కిస్తున్నారు. ఆసుపత్రిలో సరిపడు బెడ్స్ లేక పోవడంతో ఆస్పత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రిలో వసతులు కల్పించడంలో వైద్య అధికారులు ఆలసత్వం వహి స్తున్నారని రోగులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ తో పాటు వైద్య అధికారులు స్పందించి ఆసుపత్రిలో వసతుల కల్పనకు చొరవ చూపాలని రోగులు కోరుతున్నారు.

# అంగరంగ వైభోవంగా రుక్మిణి కళ్యాణం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

శ్రద్దనంద్ ఘంజ్ ఉమామహేశ్వర దేవాలయంలో అయ్యప్ప భక్త బృందం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ మద్భాగవత సప్తహ ప్రవచనములు బ్రహ్మశ్రీ ఫణతుల మేఘనాధ శర్మచే గత ఎనిమిది రోజులుగా ఇందూర్ నగర ప్రజలకు ప్రవచనాలు బోధించారు. ఇందులో భాగంగా బుధవారం రుక్మిణి కళ్యాణనికి ఇందూర్ అర్బన్ శాసనసభ్యుడు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, అయ్యప్ప భక్త బృందం, ఇందూర్ భక్తుల నడుమ భక్తి శ్రద్దలతో పూజ కార్యక్రమం, కళ్యాణం అంగరంగా వైభోవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ మాట్లాడుతు మేఘ రాజ్ శర్మ చాలా చక్కగా భగవత్ గీత సారాంశాన్ని భక్తులకు భోదించారాని సమస్త మానవాళికి భగవత్ గీతే ఆదర్శం అని, మనిషిలో మంచి ప్రవర్తన, సేవ గుణాలను, మానసిక ధైర్యాన్ని పెంపోందించే అంశాలాన్ని భగవత్ గీతలో ఉన్నాయని ఇంతటి మహాభాగ్యన్ని ఇందూర్ నగర ప్రజలకు అవకాశం కల్పించిన మేఘనాథ్ శర్మకు, అయ్యప్ప భక్త బృందానికి తన తరుపున ప్రేతేక ధన్యవాదములు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసారు. ఈ కార్యక్రమంలో ఇందూరు భక్త బృందం ఆగమయ్య గురుస్వామి, ఎంసాని రవి, లభిశెట్టి శ్రీనివాస్, పర్శి రాజేందర్, విజయ్, పగడాల రాజేష్, అర్వపల్లి బాల శేఖర్, బాలు, చిరంజీవి, దయానంద్, రాజేందర్, రేణికింది హరీష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# విద్యుత్ షాక్‌కు గురైన విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలి

## నగరంలోని పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



పాఠశాలలో విద్యార్థిని విద్యుత్ షాక్ కు గురైందని తెలిసి సారంగాపూర్ ఉన్నత పాఠశాలను పిడిఎస్యు నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ. సారంగాపూర్ పాఠశాలలో విద్యార్థిని విద్యుత్ షాక్ కు గురి కావడంలో జిల్లా విద్యా శాఖ అధికారుల, కాంట్రాక్టర్, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్నారు. గత ప్రభుత్వ హయాంలో మన ఊరు మనబడి పథకంలో భాగంగా లక్షల రూపాయలు వెచ్చించి నాసిరకం భవనాలు నిర్మించడం బాధాకరమన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం, ఇప్పుడున్న అధికారుల నిర్లక్ష్యం వల్లే విద్యార్థిని కరెంట్ షాక్ గురి కావడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో మన ఊరు మనబడి కింద బిల్లులు మంజూరు కాకపోవడం కారణంగా భవన నిర్మాణం అసంపూర్తిగా నిలిపివేయడం జరిగిందన్నారు. గతంలో కూడా నిజామాబాద్ జిల్లాలో వివిధ పాఠశాలల్లో విద్యార్థులు విద్యుత్ షాక్ లతో ప్రమాదాలకు గురయ్యారన్నారు. నగరంలోని కోటగల్లి పాఠశాలలో విద్యుత్ షాక్ తో ఒక విద్యార్థి మృతి చెందాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధంగా ఎంతమంది విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతారని జిల్లా అధికారులను, ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పాఠశాలలు ప్రారంభం కాకముందే మౌలిక సౌకర్యాల సమస్యలు పరిష్కరించాలని, ప్రతీ సంవత్సరం అధికారులకు, ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా తీరు మారక పోవడం దారుణ మన్నారు. విద్యుత్ షాక్ కు గురైన విద్యార్థినికి ప్రభుత్వమే నాణ్యమైన ఉచిత వైద్యం అందించాలని, విద్యార్థిని కుటుంబానికి 2లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సారంగాపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీరు సౌకర్యం లేదన్నారు. విద్యార్థులకు టాయిలెట్ సౌకర్యం కూడా లేకపోవడం సిగ్గుచేటన్నారు. టాయిలెట్స్ సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు పక్కనే ఉన్న కెనాల్ కట్టమీదకి వెళ్తున్నారన్నారు. తద్వారా విద్యార్థులు ప్రమాదానికి గురయ్యే పరిస్థితి ఉందన్నారు. పాఠశాల ముందు కల్లు దుకాణం, వైన్స్ విద్యార్థులకు తీవ్ర అసంకార్యాన్ని కల్పిస్తున్నాయన్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు సారంగాపూర్ పాఠశాలను సందర్శించి, సమస్యలు పరిష్కరించాల్సిందిగా డిమాండ్ చేశారు. అదేవిధంగా నగరంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నసీర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుర్రాల ప్రవీణ్ కుమార్ కు డాక్టరేట్ పట్టా



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ విశ్వ విద్యాలయం దక్షిణ ప్రాంగణంలో సోషల్ వర్క్ విభాగంలో ముగ్గురు పరిశోధకులు గుర్రాల ప్రవీణ్ కుమార్ కు పరిశోధన పూర్తిచేసినందులకు డాక్టరేట్ అవార్డు ప్రకటించారు. డాక్టర్ కె. రాజేశ్వరి పర్యవేక్షణలో పరిశోధక విద్యార్థి జి. ప్రవీణ్ కుమార్ తన పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. ఆయన కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలు తెలంగాణ రాష్ట్రంలో బాలకార్మిక నిర్మూలన మూల్యాంకనంపై సమగ్ర అధ్యయనం అనే అంశంపై పరిశోధన చేశారు. శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ పద్మావతి ఎక్సటర్నర్ గా వ్యవహరించి వారి పరిశోధనలపై సంతృప్తి వ్యక్తం చేసి డాక్టరేట్ అవార్డులు ప్రకటించారు. సైన్స్ డీన్ చంద్రశేఖర్ విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా సోషల్ వర్క్ విభాగం అధ్యాపకులు డాక్టర్ వీరభద్రమ్, డాక్టర్ అంజయ్య, డాక్టర్ యాలాద్రి, డాక్టర్ నర్సయ్య, డాక్టర్ రమాదేవి, డాక్టరేట్స్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ వంగ రాహుల్ కుమార్, డాక్టర్ సంతోష్ గౌడ్, డాక్టర్ నరేందర్ రెడ్డి, డాక్టర్ సత్యం, పరిశోధక విద్యార్థులు బాలమణి, అరుణ్ లు ముగ్గురు పరిశోధకులను ఈ సందర్భంగా అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి సొంత నిధులతో వాటర్ ప్లాంట్ నిర్మాణం

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



సర్వేల్ గ్రామ పంచాయతీ పరిధిలోని మర్రిగూడెం, కొత్త కాలనీ గ్రామ ప్రజల దాహం తీర్చడం కోసం ఈరోజు మన ప్రియతమ నేత శ్రీ చలమల్ల కృష్ణారెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాటర్ ప్లాంట్ మరియు షెడ్డు నిర్మాణం కి అయ్యే ఖర్చుల కు సొంత నిధులతో ముందుండి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తా సీతారాం రెడ్డి, గుత్తా నరసింహారెడ్డి, గుత్తా రాంరెడ్డి, వెనుముల శేఖర్ రెడ్డి, వెల్లంకి నరేష్ గౌడ్, వెల్లంకి నరసింహ, వెల్లంకి పెద్ద జంగయ్య, ఎల్లంకి అంజయ్య, కేసాని పెద్దులు, బొల్లమల్ల సత్యనారాయణ, , బజా అంజయ్య, చిలక రాజు లక్ష్మయ్య, పగిళ్ల శ్రీను, పగిళ్ల కృష్ణ, ఈసం భద్రయ్య ,పంది ఉత్తరయ్య, భాస్కర్ ఈశ్వర్, ఉడుగు పాండు, పంది గోపాల్, వడ్డేపల్లి గణేష్, వడ్డేపల్లి నరసింహ, వడ్డేపల్లి రాజు, బోయ నరసింహ తదితరులు పాల్గొన్నారు..

# నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

## విద్యార్థి జన సమితి నాయకులు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్





కొన్ని ప్రైవేటు పాఠశాలల తీరు హడలెత్తిస్తున్నాయని, ప్రభుత్వ నిబంధనలను పాటించడం లేదని విద్యార్థి జన సమితి రాష్ట్ర కార్యదర్శి తులసి రామ్ ఆరోపించారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యాశాఖ అధికారులు హెచ్చరించిన జీ.వో నెం 91 విరుద్ధంగా పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్,యూనిఫామ్స్ అమ్మకాలు కొన సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులకు చూపించే సర్టిఫికెట్స్ ఒకరివి, పాఠశాలలో బోధించేది మరొకరు, అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యా బోధన చేపడుతున్నారని, కొన్ని పాఠశాలలో ఫైర్ సెఫ్టీలు, విద్యార్థులు ఆడుకునేందుకు ఆట స్థలాలు కూడా లేవని పేర్కొన్నారు. అధిక ఫీజులు, భారంగా మారి పిల్లలు చదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మండల కేంద్రంలోని పలు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని, కనీస నిబంధనలు పాటించకుండా తమ సొంత ఎజెండాలను అమలు చేస్తున్నాయని ఆరోపించారు. పలు ప్రైవేటు పాఠశాలలకు విద్యాశాఖ అధికారులు అవలీలగా అనుమతులు ఇస్తుండడం, రెన్యూవల్ చేస్తుండడం విమర్శలకు తావిస్తోందన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మెజార్టీ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నావే కావడం విశేషమని, ఉమ్మడి జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ అనుమతి లేకుండానే హాస్టల్ నిర్వహణ చేపట్టడం పట్ల మండిపడ్డారు. ఎటువంటి సౌకర్యాలు లేని భవనాలలో హాస్టళ్ళను నిర్వహించడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన భోజనం, విద్యా, వైద్యం, రక్షణ తదితర వసతులు కల్పించాల్సి ఉన్నపటికి ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఏమాత్రం పటించుకోవడం లేదని ఆయన మండిపడ్డారు. వెంటనే జిల్లా ఉన్నతాధికారులు, విద్యాశాఖ అధికారులు నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాజు, గోపి, మోహన్, రాము, లత, లక్మీ, గంగాసాగర్, రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ రక్షణకు ఆయుధం కరాటే

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలని, ఆత్మ రక్షణకు కరాటే ఆయుధంలా ఉపయోగపడుతుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ తెలిపారు. పట్టణంలో ప్రపంచ స్పార్క్ కుంగ్ ఫూ మాస్టర్ పఠాన్ జమీల్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ శిబిరానికి మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై, శిక్షణ పొందిన విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం మహిళలు కరాటేను తప్పనిసరిగా నేర్చుకోవాలని సూచించారు. పాఠశాల విద్యార్థులు చిన్నప్పటినుండే కరాటే నేర్చుకుని, ప్రాక్టీస్ చేస్తే , ఎలాంటి జబ్బులు రావని, తెలిపారు. తనకు సైతం కరాటేలో ప్రావీణ్యం ఉందని, చిన్నప్పుడు నుండి కరాటే, కిక్ బాక్సింగ్ నేర్చుకోవడం జరిగిందన్నారు. తనకు కరాటే నేర్పించిన గురువు పటాన్ జమీల్ ఖాన్ తనతోనే విద్యార్థులకు బెల్టులు ప్రధానం చేయించడం ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

# మొఖం చాటేసిన వానలు, కరుణించని వరుణుడు

## నిజాంసాగర్ కెనాల్ ద్వారా, అలిసాగర్ కు నీరు అందించి,అన్నదాతను ఆదుకోవాలి....

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్





మాక్లూర్ మండలానికి వరుణుడు కరుణించడం లేదు దీనితో వానలు మొఖం చేటేసినాయి. ప్రతి సంవత్సరం జులై 2నుండి 10తారీకులో మండలం మొత్తం అన్నిగ్రామాలలో కర్శకుడు వరినాట్లు వేసేవారు. ఇప్పుడు జులై 10 అయిన ఒక్కటంటే ఒక్క వాన కురిసిన దాకలు లేవు. అక్కడక్కడ బోరుబావిల వద్ద కొంతమొత్తం నాట్లు వేశారు. అదికూడ గ్రౌండ్ వాటర్ తగ్గడముతో రైతు,తన కున్న పంటభూములో వర్షాలులేక సగానికి మాత్రమే వరినాట్లు వేశారు. చెరువుల క్రింద ఒక్కటంటే ఒక్కగుంట నాటు పడలేదు. వర్షాలులేక చెరువులలో నీరు అడగంటాయి. ప్రతి సంవత్సరం లాగానే రైతు ముందుగానే,నారుమల్లుసిద్ధం చేసుకొని నారు పోసినా వరుణుడు కరుణించక వరినారు అనుకున్నదానికంటే ఎక్కువ ఎత్తులో పెరిగింది. ఇలానే వారం రోజులు వానలులేకపోతె అన్నదాత గతి అదోగతి అవుతుందని రైతులు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. రైతన్న పంటపోలాలు దుక్కిదున్ని వరి నాట్లకు సిద్ధం చేసుకున్నా,కురుస్తున్న చిన్నచిన్న చినుకులకు,కలు పుగడ్డిపెరిగి,బీడుభూములుగా కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా పాలకులు, చొరువ తీసుకొని,నిజాంసాగర్ కెనాల్ ద్వారా,అలిసాగర్‌కు నీరు అందించి,ఆ నీటిద్వారా చివరి ఆయకట్టు,మాక్లూర్ మండల అన్నదాతను ఆదుకోవాలని రైతులు కోరుచున్నారు.

# ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు తప్పవు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి సంకీర్ణ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను వేగంగా అనుసరిస్తుందని, బిజెపి మోడీ ప్రభుత్వం ప్రైవేటికరణ విధానాలను మానుకోకపోతే ప్రజా పోరాటం తప్పదని సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు దూలం శ్రీనివాస్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ సిఐటియు ఆల్ ఇండియా కమిటీ, ఆశా యూనియన్ ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఆలిండియా డిమాండ్ డే నిర్వహించాలనే పిలుపు మేరకు బుధవారం మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, మండల తహశీల్దార్ చంద్రశేఖర్ కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ, పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశ వర్కుల సమస్యలు పరిష్కారం చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆశా కార్యకర్తలకు గ్లోబల్ లీడర్స్ అని అవార్డుతో సత్కరించిందని, ఇంత నైపుణ్యం ఉన్న ఆశా లను మళ్లీ కొత్తగా పరీక్షలు రాసి, వారి పరిజ్ఞానం నిరూపించుకోవాలని కేంద్ర ప్రభుత్వం చెప్పడం శోచనీయమన్నారు. ఆశా కార్యకర్తలను కార్మికులుగా గుర్తించి, వారికి కనీస వేతనం 26వేల రూపాయలు అందజేస్తూ, పీఎఫ్, ఈఎస్ఐ తదితర చట్టపర సౌకర్యాలు కల్పించాలని 45వ ఐఎల్సి తీర్మానం చేయగా, పది సంవత్సరాలు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ ఆ సిఫార్సులు అమలు చేయలేదని ఆరోపించారు. రాష్ట్రంలో ఆశాలకు 18వేల రూపాయల కనీస వేతనం నిర్ణయించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 15 రోజులు నిరవధిక సమ్మె చేయగా, సమ్మె సందర్భంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం వారి సమస్యల పరిష్కారం కోసం కమిటీని వేస్తామని హామీ ఇచ్చిందని, ఈ హామీలను రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువై ఏడు నెలలు గడుస్తున్న ఆశా వర్కర్ల సమస్యలపై స్పందించుకోవడం బాధాకరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే రాబోయే కాలంలో పోరాటాలు ఉధృతం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు సబిత, రాధ, పద్మా, సునీత, శ్యామల, ఉమా, అన్నపూర్ణ, శ్రీలత, లక్ష్మీ, రూప, విజయ, సుజాత, స్వరూప, హేమలత, మంజుల, సునీత తదితరులు పాల్గొన్నారు.

# గనులు కేటాయించకుంటే...సమ్మెకు సైతం వెనకాడం





టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం సింగరేణి పరిధిలోని బొగ్గు క్షేత్రాల వేలంపాట అంశాన్ని వెనక్కి తీసుకొని,సింగరేణి పరిధిలోని బొగ్గు క్షేత్రాలను సింగరేణికే కేటాయించాలని, లేనిపక్షంలో సమ్మెకు సైతం వెనకాడబోమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ),సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నాయకులు స్పష్టం చేశారు. బుధవారం సింగరేణి ఏరియా జిఎం కార్యాలయం ఎదుట బొగ్గు గనుల వేలాన్ని రద్దు చేయాలని,శ్రావణపల్లి బొగ్గు క్షేత్రాన్ని సింగరేణికే భేషరతుగా కేటాయించాలనే డిమాండ్ తో అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఏఐటియుసి, సిఐటియు ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి, అనంతరం ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ, సిఐటియు నాయకులు మాట్లాడుతూ,జేఏసీలో తీసుకున్న నిర్ణయం మేరకు కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమం,సింగరేణి ఏరియా జిఎం కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమంలో వామపక్ష యూనియన్ లు మాత్రమే పాల్గొంటున్నాయని, మిగతా యూనియన్లు కలిసి రాకపోవడం సరైంది కాదని తెలిపారు. జులై 18న హైదరాబాద్ లోని సింగరేణి భవన్ ముందు జరిగే ధర్నాకు అన్ని యూనియన్ల నుండి కార్యకర్తలు తోపాటు సింగరేణి కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని,పెద్ద ఎత్తున తరలి వచ్చి,ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సింగరేణిని జాతీయకరణ చేయకముందు నుండే ప్రభుత్వంలో అనుబంధంగా కొనసాగుతున్నదని,ఇటువంటి ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యానైనా కేంద్ర ప్రభుత్వం ఎంఎండిఆర్ చట్టంలోని 17 (ఏ) క్లాజ్ కింద సింగరేణి పరిధిలోని బొగ్గు క్షేత్రాలన్నింటిని సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో 49 శాతం వాటా దారునిగా ఉన్న కేంద్ర ప్రభుత్వం,ఈ వేలం పాటలను నిర్వహిస్తున్నందున,సింగరేణి నుండి లాభాల్లో డివిడెండ్ తీసుకుంటున్నందున,తన వంతు బాధ్యతగా కొత్త గనులకు కేటాయించి, భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. కేవలం ధర్నాలు,నిరసనలతోనే కాకుండా కేంద్ర ప్రభుత్వం వేలం పాటల నిర్ణయాన్ని వెనక్కు తీసుకోకపోతే, భవిష్యత్తులో తెలంగాణను సాధించుకోవడానికి చేసినట్లుగా సకుల జనుల సమ్మె స్ఫూర్తితో సమ్మె చేయడానికి సైతం వెనకాడబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సిఐటియు నాయకులు చిప్ప నరసయ్య, నాగరాజు గోపాల్, ఎండి అక్బర్ ఆలీ, సాంబారు వెంకటస్వామి, దాగం మల్లేష్, అల్లి రాజేందర్, రామగిరి రామస్వామి, ఐలయ్య, సంజీవ్, దూలం శ్రీనివాస్, జడల ప్రవీణ్, జొరుక వెంకటేష్, మహమ్మద్ అరిఫ్, బేతి భరత్, విద్యాసాగర్, యూనియన్ల నాయకులు, కార్యకర్తలు, కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పొందిన బిక్కనూర్ వాసి

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



బిక్కనూర్ పరిధిలోగల సౌత్ క్యాంపస్ సోషల్ విభాగం విద్యార్థి ప్రవీణ్ కుమార్ డాక్టరేట్ పొందారు. ప్రొఫెసర్ రాజేశ్వరి ఆధ్వర్యంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో బాల కార్మికుల నిర్మూలన అంశం పై ఆయన పరిశోధనలు చేశారు. వాటిని శాతవాహన యూని వర్సిటీ ప్రొఫెసర్ పద్మావతి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయనకు డాక్టరేట్ ప్రకటించారు. సందర్భంగా ఆయనను యూని వర్సిటీ ప్రొఫెసర్లు అభినందించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
11-07-2024


## మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలి



### ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వన మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త , మందమర్రి:-

రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలి,ఆక్సిజన్ అందించాలంటే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మొక్కలు నాటి,వాటిని సంరక్షించాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు, మందమర్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్,కాంగ్రెస్ నేత సోత్కు సుదర్శన్ లు తెలిపారు.పట్టణ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని టిఎస్ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో బుధవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై,మొక్కలు నాటారు.అనంతరం వారు మాట్లాడుతూ,రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో భూగోళం వేడెక్కుతుందని,దాంతో మనుషులు వేడిని తట్టుకోలేక ఇబ్బందులు పడి,ప్రాణాలు సైతం కోల్పోయే అవకాశం ఉందని తెలిపారు.వర్షాలు సమృద్ధిగా కురువాలన్న, వాతావరణం బాగుండాలన్న,తప్పనిసరిగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.మున్సిపాలిటీలో ప్రభుత్వం 1 లక్ష 7వేల మొక్కలను నాటాలనే లక్ష్యాన్ని నిర్ణయించిందని తెలిపారు.వన మహోత్సవం కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ సభ్యులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి కడారి శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్ర శ్రీనివాస్, దేవేందర్, ముఖ్య సలహాదారులు వాసాల లింగయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ సకినాల శంకర్,ఉపాధ్యక్షులు ఉప్పులేటి నరేష్, అబ్బు, మాదాసు కుమారస్వామి, సంతోష్,సభ్యులు వెంకటేష్,క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు పరీక్షలు రద్దు చేసి కనీస వేతనం ఇవ్వాలి

**- కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి**


**- సిఐటియు ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయం ముందు ఆశాలు నిరసన**




చంద్రుగొండ టైమ్స్ అఫ్ వార్త

ఆశా కార్యకర్తలకు నిర్వహిస్తానన్న పరీక్షలను రద్దుచేసి. కనీస వేతనాలు ఇవ్వాలంటూ ఆశా కార్యకర్తలు నిరసన తెలిపారు.. బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు సిఐటియు కార్యాలయం నుండి రెవిన్యూ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయం ముందు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు అనంతరం డిప్యూటీ తహసిల్దార్ ఎల్ ప్రసన్న కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షుడు రామడుగు వెంకటాచారి మాట్లాడుతూ. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను చేస్తూ కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ ఎంతో మంది ఉద్యోగులను, కార్మికులను, రోడ్డున పడేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్మికుల పక్షాన పోరాడాలని రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నేడు రెవెన్యూ కార్యాలయం ముందు నిరసన తెలుపడం జరిగిందన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటుకరణ ఆపాలని, నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ ని రద్దు చేయాలని,బొగ్గు బ్లాక్లను వేలం వేయడానికి నిలుపుదల చేయాలని, సింగరేణికే నేరుగా గనులు కేటాయించాలని,కార్మికులందరికీ కనీస వేతనం రూ. 26,000 నిర్ణయించాలని, అలాగే సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,ఆశ వర్కర్లకు పరీక్షలు రద్దు చేయాలి కనీసం వేతనం అమలు చేయాలని,అంగన్వాడీ, ఆశా,మధ్యాహ్న భోజనం, ఐకెపి, వివోఏ, వైద్య,ఆరోగ్య, రంగంతో పాటు వివిధ స్కీములలో పనిచేస్తున్న స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తల సంఘం అధ్యక్షురాలు రుక్మిణి, సిపిఎం మండల కమిటీ సభ్యులు పెద్దిని వేణు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాల రాస్తే సహించం చిట్యాల రవి చంద్ర



టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె కార్మిక హక్కులను కాల రాస్తే సహించేది లేదని గ్రామ పంచాయితీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల రవి చంద్ర అన్నారు బుధవారం మండల తహశీల్దార్ కార్యాలయం ముందు కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా నిరసన కార్యక్రమం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్ర లో బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవులంభిస్తున్నదని తెలిపారు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కొడ్ లను రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల ను ప్రైవేట్ పరం చేయడం ఆపివేయాలని కార్మికులందరికి కనీస వేతనం 26 వేలు అమలు చేయాలనీసుమారు 24 డిమాండ్లనీ పరిస్కరించాలని కోరారు సిఐటియు మండల కన్వీనర్ దోసపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను హక్కులను హరించి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . కనీస వేతనాలు అమలు చేయకుండా ఈ ఎస్ ఐ పి ఎఫ్. బోనస్. రిటైర్మెంట్ బెనిఫిట్స్ లాంటి సౌకర్యాల్ని రోజు రోజుకు తగ్గించే ప్రక్రియ కొనసాగుతుందని. తెలిపారు ఎందరో ప్రాణ త్యాగం చేసి సాధించుకున్న . 8 గంటల పని దినాలను 12 నుంచి 16 గంటల వరకు అమలు చేయడం ఏమిటని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో సిఐటియు గ్రామ పంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొమ్మగాని వెంకటేష్ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఒగ్గు సైదులు, భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు దైద నవీన్ షేక్ ఇమామ్ లక్ష్మీనారాయణ జలగం తిరపయ్య వీరారెడ్డి కార్మిక వర్గాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## మహిళల రక్షణకై షీ టీం




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మహిళ రక్షణకు, వారి భద్రతకే షీ టీంలు పని చేస్తుందని జిల్లా షీ టీం సిబ్బంది తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాలలో బుధవారం విద్యార్థులకు, సిబ్బందికి మహిళలు పిల్లలపై జరుగుతున్న లైంగిక నేరాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో చట్టం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు, వరకట్నం తదితర చట్టాలపై పట్టణ పోలీసులతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లో పరిధిలో మహిళలు, పిల్లల రక్షణ, భద్రత కొరకు షీ టీంలు, భరోసా కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు. పిల్లలను, మహిళలను ఇబ్బందులు గురి చేసే వారిపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ తో ప్రజలకు మరింత దగ్గరగా సేవలందిస్తున్నామని, ఏదైనా సమస్య ఉంటే డయల్ 100 కాల్ చేయాలని లేదా స్థానిక పోలీస్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, లైంగికంగా వేదించడం, వెంటపడటం ఇటువంటి పనులు చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎవరైనా లైంగికంగా వేధిస్తే భయపడకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కొత్తవారిని గుడ్డిగా నమ్మవద్దని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సామాజిక దురాచార నిర్మూలన కుటుంబ అనుబంధాలపై అవగాహన కల్పిస్తూ, సైబర్ నేరాలపై సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930పై, రామగుండం షీ టీం నెంబర్ 6303923700 పై అవగాహన కల్పించారు. మహిళలకు ప్రత్యేక రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది, మహిళా కానిస్టేబుల్ జ్యోతి, కానిస్టేబుళ్లు శ్రావణ్ కుమార్, సతీష్, భరోసా కేంద్రం సిబ్బంది విజయ, ప్రియాంక పాఠశాల ప్రిన్సిపాల్ జయకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు సుష్మా మాధురి, సబిత, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజయంలో భాష ముఖ్య భూమిక పోషిస్తుంది



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

భాష మీద పట్టు ఉండటం,ఆ భాషను సరైన సమయంలో,సరైన విధంగా ఉపయోగించ గలిగితే,విజయంలో భాష ముఖ్య భూమిక పోషిస్తుందని సెక్టోరియల్ అధికారి సత్య నారాయణమూర్తి తెలిపారు. పీఎం శ్రీ పథకంలో భాగంగా బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, పాఠశాల 9, 10 విద్యార్థులకు ఆంగ్లభాష పరిజ్ఞానం, బావ ప్రసార నైపుణ్యాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జయకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు అరుణ జ్యోతి, ప్రణీత, విజయనిర్మల, శ్రీకాంత్, స్వప్న, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన సమ్మె...




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె రెండోరోజు బుధవారం కొనసాగింది. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిపి కార్మికులు సమ్మె కొనసాగించారు.ఈసమ్మెలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్ యూనియన్ మండల అధ్యక్షురాలు పద్మ, కారోబార్ల సంఘం అధ్యక్షుడు రాజు,కృష్ణ,పాండు,పంచాయతి కార్మికులు ప్రతాప్ కుమార్, ఎల్లయ్య, స్వామి, ఆసిఫ్, రమేష్, గంగారాం, నాగరాజు,రాజమణి, లక్ష్మి, చిన్నమ్మ, బుదేవి, బుమవ్వ, గంగామణి, సులోచన,అనిత నాగమణి,రాధా తదితరులు పాల్గొన్నారు.జిపి కార్మికుల సమ్మె తాత్కాలిక విరమణ.ఎడపల్లి మండల కేంద్రంలో మంగళవారం నుండి గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె రెండోరోజు బుధవారం కొనసాగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 33 జిల్లాలకు 29వేల కోట్లరూపాయల గ్రాంటు విడుదల చేసిందని, వారం రోజులలో పంచాయతీ కార్మికులకు,ఎంప్లాయిస్ కు రావలసిన 3 నెలల బకాయిలు చెల్లిస్తామని బోధన్ డీఎల్ పిఓ సాయిబాబా తెలపడంతో సమ్మెను తాత్కాలికంగా విరమించడం జరిగిందని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జంగం గంగాదర్ తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో వివిధ శాఖల్లో బదిలీల కార్యక్రమం కొనసాగుతున్నందున వారం రోజుల అనంతరం బకాయిలు చెల్లిస్తామని చెప్పినట్లు ఆయన తెలిపారు. దీంతో గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# కార్పోరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం




**కార్మికులను బానిసలుగా చేస్తూ,అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మికుల ను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నారు....**

**సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ మండలం లో బాలానగర్ %ళ% రోడ్ దగ్గర కార్మికుల కోర్కెల దినం సందర్భంగా బీజేపీ కేంద్ర ప్రభుత్వం కార్మికుల కు నష్టం చేస్తుంది అని కార్యక్రమంలో పాల్గొన్న సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ అన్నారు ఆయన మాట్లాడుతూ కార్మికుల ను కట్టు బానిసలుగా చేసే 4 లేబర్ కోర్డ్ లను తీసుకు వచ్చింది వాటిని వెంటనే రద్దు చేయాలని కేంద్ర బీజేపీ నీ హెచ్చరించారు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కార్మికుల ను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నారు కార్మికుల కనీస వేతనాల జీవోలను సవరించి రూ.18000 వెంటనే ఇచ్చేలా చట్టం చెయ్యాలని కోరారు కేంద్ర ప్రభుత్వం ఈ డిమాండ్ లను పరిష్కరించచాలి ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటుకరణ ఆపాలి, నేషనల్ మనీటైజేషన్ పైప్ లైన్ ని రద్దు చేయాలి. బొగ్గు బ్లాక్ లను వేలం వెయ్యడాన్ని నిలుపుదల చేయాలి సింగరేణికి నేరుగా గనులు కేటాయించాలి. అన్ని రంగాల కార్మికులందరికీ కనీస వేతనం 26,000గా నిర్ణయించాలి. 73 షెడ్యూల్ పరిశ్రమల జీవులను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి ఆశా వర్కర్లకు పరీక్షలు రద్దు చేయాలి అంగన్వాడి, ఆశ ,మధ్యాహ్నం భోజనం, ఐకెపి ,విఓఏ, వైద్య ఆరోగ్య రంగాలతో పాటు వివిధ స్కీం లలో పనిచేస్తున్న స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి, చట్టాలు అమలు చేయాలి ఈ డిమాండ్ లను పరిష్కరించ కుంటే పోరాటాలు నిర్వహిస్తాం అని కేంద్ర బీజేపీ ప్రభుత్వం నీ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సబియా, అనిత, పుష్ప, విజయ, మంజుల,రుక్మిణీ, సుహాసిని, స్వర్ణ,అనురాధ, లలిత, లక్ష్మీ, నజయా,పద్మ తదితరులు పాల్గొన్నారు....

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వన మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ నళిని శ్రీ అధ్యక్షతన , బుధవారం కళాశాల ఆవరణంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాసిల్దార్ పున్నం చందర్,ఎంపీడీవో లకావత్ రాజు, వైస్ ఎంపీపీ రమేష్ , ఎంపీ ఓ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, ఎంపీ ఓ కృష్ణవేణి రెవిన్యూ ఇన్స్పెక్టర్ గుగులోత్ లక్ష్మణ్ , వచ్చి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. , వృక్ష సంపదను కాపాడటం, అటవీ ప్రాంతాన్ని పరిరక్షించడం, మొక్కలు పెంచడం ద్వారా పర్యావరణం లో వచ్చే మార్పులను నియంత్రించవచ్చని వారు విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులను ఉద్దేశించి మొక్కలను సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని తెలియజేసినారు ఎన్ ఎస్ ఎస్ పి ఓ వున్నం. రామకృష్ణ మాట్లాడుతూ కళాశాలకు కాంపౌండ్ వాల్ లేనందున ట్రీ గార్డ్స్ ను దాతలు వితరణ చేయాలని పత్రికాముఖంగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగస్తులు, కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (11-07-24)FF_times of varha main (13-2).qxd 7/11/2024 6:13 AM Page 5



## క్రైస్తవ సమాధుల తోట అభివృద్ధి కొరకై ఏమ్మెల్యే అరికేపూడి గాంధీ ని కలిసిన ఎల్లమ్మ బండ క్రైస్తవలు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఎల్లమ్మబండకు చెందిన క్రైస్తవులు శేరిలింగంపల్లి ఏమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వారి ఇంటి వద్ద కలిసి. ఎల్లమ్మబండలో గల సమాధుల తోట సమస్యలు తెలియజేయడం జరిగింది. అలాగే క్రైస్తవ సమాధుల తోట నూతన కమిటీ వేయబోతున్న విషయాన్ని తెలియజేశారు. సమాధుల తోటకు భవిష్యత్తులో జరగాల్సిన అభివృద్ధికి కొరకు కావలసిన నిధుల మంజూరుకు కృషి చేస్తానని ఏమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నిక్ నార్, జాన్, భాస్కర్, జగదీష్, బుల్లెట్ రవి, చంద్రయ్య, సురేష్, మల్లేష్, దైవ సాహాయం(చిన్న), సిద్దయ్య, మీరయ్య, ప్రభాకర్, బాబు రావు తదితరులు పాల్గొన్నారు...

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి మొక్కలను నాటాలి

### ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి జోన్ యూబీడీ సిబందితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మొక్కలు మానవాళి మనుగడకు ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చని తెలంగాణకు మనం ప్రతినబునాలన్నారు,వన మహోత్సవంలో అందరిని భాగస్వాములు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి .ఏ.రేవంత్ రెడ్డి తలపెట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కూకట్పల్లి నూతన జోనల్ కమీషనర్‌ను కలిసిన టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్క నాగరాజు

### నూతన కమీషనర్ అపూర్వ చౌహాన్ కు శుభాకాంక్షలు తెలిపిన కర్కా నాగరాజు..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి జోనల్ కమీషనర్ గా భాద్యతలు చేపట్టిన ఐఏఎస్ ఆఫీసర్ అపూర్వ్ చౌహాన్ ని టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి,అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం గ్రేటర్ అధ్యక్షులు కర్కనాగరాజు ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల భోకేతో శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లేబర్ సెల్ కాంగ్రెస్ నాయకులు సప్పిడి భాస్కర్, మున్నా, ఖైరుద్దీన్, యూత్ కాంగ్రెస్ నాయకులు సప్పిడి వినీత్,అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం గ్రేటర్ కార్యదర్శులు సదామహేష్, ,కర్క మహేష్, రమేశ్ పాటిల్, భరత్,జక్కుల అశోక్ తదితరులు పాల్గొన్నారు....

## దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

### ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంతా కేశవ్ పాటిల్ ఆదేశం




టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

వర్షాకాలంలో రోజుల తరబడి గుంతలలో వర్షపునీరు నిలిచి దొమలకు ఆవాసంగా మారుతాయని,తద్వారా దోమలు వృద్ధి చెంది వాటి ద్వారా మలేరియా,చికెన్ గున్యా,డెంగ్యూ ఫైలేరియా,బోదకాలు వంటి అంటూ వ్యాధులు ప్రభలి ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశాలు ఉన్నాయని దోమల వ్యాప్తి నివారణకు తగు చర్యలు తీసుకోవాలని ఎల్బీనగర్ జోనల్ కమిషర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదేశాలు జారీ చేశారు.బుధవారం ఎల్బీనగర్ జోనల్ కమషనర్ కార్యాలయంలో దోమల నివారణ వాటి ద్వారా వ్యాపించే వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సంభదింత అధికారులకు పలు సూచనలు అందించారు.కార్యక్రమములో సూపరిండెంట్ ఇంజనీర్ అశోక్ రెడ్డి,డిప్యూటీ కమిషనర్ (ఎస్.డబ్లు.ఏం)సువార్త,ఐదు సర్కిల్స్ కు సంభందించిన డిప్యూటీ కమిషనర్ లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# లీకేజీతో భగీరథ నీళ్లు మోరిపాలు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రాష్ట్రంలో ప్రతి ఇంటికి మంచినీటిని అందించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభించింది. దీనికోసం వేల కోట్లు రూపాయాలను వెచ్చించింది. ప్రజల కోసం ఇంత ఖర్చు చేసిన సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రజాధనం వృధాగా మారుతుంది.నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వాలు పథకాలకు శ్రీకారం చుడుతుంటే క్షేత్ర స్థాయిలో మాత్రం వీటి ఫలితాలు ఆశాజనకంగా లేకుండా పోతున్నాయి.రెండురోజులుగా మిషన్ భగీరథ వాల్వ్ దగ్గర పైప్ పగిలి నీరు వృధాగా పోతూ డ్రైనేజీలో కలుస్తున్నా పట్టించుకునే వారు లేకుండా పోయారని ఎడపల్లి మండలంలోని అంబం (వై) గ్రామ వాసులు ఆగ్రహం వ్యక్తంచేశారు.రెండు రోజుల క్రితం మిషన్ భగీరథ వాల్వ్



సంపులో నుండి నీరు మొత్తం లీకేజై గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు అందక నానా తంటాలు పడుతున్న ఎవరూ పట్టించు కోవడం లేదని ప్రజలు వాపోయారు.మిషన్ భగీరథ అధి కారులకు, పాలకులకు తెలియజేసినా ప్రజలను పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరమ్మతులు చేపట్టిన భగీరథ సిబ్బందిగత రెండురోజులుగా భగీరథ నీరు వృధాగా పోతుందని గ్రామస్తుల ఫిర్యాదుతో భగీరథ అధికారులు చర్యలకు ఉపక్ర మించారు.బుధవారం భగీరథ నీరు లీకేజవుతున్న సంపులో వాల్వ్ కు మరమ్మతులు చేపట్టి నీరు వృదాకాకుండా చర్యలు చేపట్టారు.దీంతో గ్రామంలో భగీరథ నీటి పంపిణీ నిరాటంకంగా కొనసాగుతుందని భగీరథ సిబ్బంది వెల్లడించారు.

## స్వర్గీయవడ్డేపల్లి నర్సింగ్ రావు జన్మదినం సందర్భంగా ఘన నివాళులు అర్పించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

స్వర్గీయవడ్డేపల్లి నర్సింగ్ రావు జన్మదినం సందర్భంగా ఘన నివాళులు అర్పించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు. కుకట్ పల్లి , వివేకానంద నగర్ అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్నటువంటి వడ్డేపల్లి నర్సింగరావు విగ్రహం వద్ద వారి 72'వ జన్మదిన వేడుకలు వారి అభిమానులు ఘనంగా నిర్వహించారు, వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీ.ఎన్.ఆర్ ముద్దుబిడ్డ వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని వారి విగ్రహానికి పుష్పాంజలి సమర్పించి ఘనంగా నివాళులర్పించారు, జోహార్ వి.ఎన్.ఆర్, అమర్ హై వి.ఎన్.ఆర్ అనే నినాదాలతో ఆ ప్రాంగణమంతా మారు మ్రోగి పోయింది. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి నియోజకవర్గ వి.ఎన్.ఆర్ అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, బిజెపి నాయకులు, శ్రేయోభిలాషులు, పత్రికా విలేకరులు తదితరులు పాల్గొన్నారు...

## సదాశివ గ్రూప్ ఆఫ్ ఇన్సిట్యూట్స్ లో జోరుగా బుక్స్, యూనిఫామ్ దందా...

### ఈ అక్రమ దందా వెంటనే ఆపివేయాలి....

### సదాశివ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ పర్మిషన్ ను వెంటనే రద్దు చేయాలి...

### ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జి.కార్తీక్..




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ మండలం లోని ఫిరోజ్ గూడ లో సదాశివ గ్రూప్ఆఫ్ ఐన్స్యూషన్స్ లో అక్రమంగా పుస్తకాలు,యూనిఫారమ్స్ ,బెల్టులు,టై, ఇతర స్టేరియనరీ వస్తులు అమ్ముతునారని ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా నిర్వహించడం జరిగింది ఎంఈఓ ఆఫీస్ నుండి సీఆర్పీ గంగాధర్ వచ్చి బుక్స్,యూనిఫారమ్స్,బెల్ట్,టై ఉన్న రూమ్ ని సీజ్ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జి.కార్తీక్ మాట్లాడుతూ అక్రమంగా పుస్తకాలు ,యూనిఫారమ్స్ ,బెల్ట్,టై ,స్టేషనరీ సమన్లు అమ్ముతున్న సదాశివ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ పర్మిషన్ వెంటనే రద్దు చేయాలి అని అలాగే సదాశివ స్కూల్ ఎస్సీ పర్మిషన్ తో సీబీఎస్ స్కూల్ పర్మిషన్ పేరిట తలితండ్రుల నుంచి వేలాలో ఫీజులు వసూలు చేస్తున్నారు ఎంఈఓ కి ఇక్కడ అక్రమంగా బుక్స్ అముతున్నారు అలాగే పర్మిషన్ లేకుండా స్కూల్స్ నడుపుతున్నారు అని చేపడానికి ప్రయత్నిస్తుంటే ఫోన్ కూడా లేపనిపరిస్థి, అసలు ఎంఇఓ విధులో ఉంటున్నారో లేకపోతే తూతూ మంతరంగా వ్యవరిస్తున్నారో తెలియని పరిస్థితి డియో, వెంటనే అక్కడ అందుబాటులో ఉన్న సీఆర్పీ గంగాధర్ ని పంపించి సీజ్ చేయించడంజరిగింది. ఎంఈఓ తీరుని తీవ్రంగా కండిస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల నాయకులు సుబ్బు,అరుణ్,విష్ణు,భూపతి ,గౌతమ్,గిరి తదిఇతరులు పాల్గొన్నారు...

# తాజ్ పూర్‌లో వైర్ లెస్ సీసీ టీవీ కెమెరాల ప్రారంభోత్సవం

### సీసీటీవీ కెమెరాలు ఆది శివుని త్రినేత్రంతో సమానం

### దొంగలు తప్పించుకోవచ్చు కానీ.. భగవంతుని త్రినేత్రం నుండి తప్పించుకోలేరు

### డాక్టరేట్ అవార్డు గ్రహీత

### రోటరీ క్లబ్ డైరెక్టర్ వ్యాకల శ్రీనివాస్

టైమ్స్ అఫ్ వార్త - యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో బుధవారం ఉదయం గ్రామ పంచాయతీ కార్యాలయంలో విలేజ్ కమ్యూనిటీ హాల్లో 16 వైర్ లెస్ సీసీ టీవీ కెమెరాలను అమర్చి ప్రారంభించామని డాక్టర్ గ్రహీత, స్వచ్ఛంద సేవాపరుడు, మాజీ రాజపూర్ సర్పంచ్ డాక్టర్ రాకల శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలో బుధవారం సీసీ కెమెరాల దాతల సమక్షంలో దాతగా సమక్షంలో డాక్టరేట్ అవార్డు గ్రహీత ర్యాకల శ్రీనివాస్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. గ్రామ పంచాయితీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ వారు మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో వైర్ లెస్ సీసీ టీవీ కెమెరాలను గ్రామ ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఒకే సీసీ టీవీ కెమెర 10 మంది పోలీసులతో సమానం అన్నారు. కాకపోతే ఈ నూతన వైర్ లెస్ సీసీ టీవీ కెమెరాల ద్వారా గ్రామంలో కోతుల ద్వారా కానీ, భారీ వాహనాల ద్వారా ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఉంటుందని తెలిపారు. సీసీ టీవీ కెమెరాల ద్వారా గ్రామంలో జరుగుతున్న దొంగ తనాలను అరికట్టవచ్చు అన్నారు. మామూలు కెమరాల పనితీరు కంటే 100 శాతం ఎక్కువ పని చేస్తాయని రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ గవర్నర్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టరేట్ అవార్డు గ్రహీత ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ నేను రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ సంస్థలో గత 10 సంవత్సరాలుగా పని చేయడం జరుగుతున్నదన్నారు. రోటరీ క్లబ్ ద్వారా గ్రామంలో అనేక అబివృది కార్యక్రమాలు చేపట్టామన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా తాజ్పూర్ గ్రామంలో వైర్ లెస్ సీసీ టీవీ కెమెరాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సీసీ టీవీ కెమెరా అంటే భగవంతుని త్రినేత్రం అన్నారు. గ్రామ ప్రజలు సహకరిస్తే మరిన్నీ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతా మన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా హాజరైన రాంప్రసాద్ మాట్లాడుతూ ర్యాకల శ్రీనివాస్ క్లబ్ డైరెక్టర్గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు అలుపెరుగని సైనికుడిలా పనిచేస్తున్నాడన్నారు. ఒక్క శ్రీనివాస్ గ్రామంలో వెయ్యి మోక్కలు నాటితే గ్రామంలోని ప్రజలందరూ కలిసి ఎన్ని వేల మొక్కలు నాటగలరని ప్రశ్నించారు. రోటరీ క్లబ్ సుమారు




170 సంవత్సరాల క్రితమే స్థాపించడం జరిగిందని , ఈ క్లబ్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ క్లబ్ ద్వారా సికింద్రాబాద్ దగ్గరలో ఒక డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని , ఒక యూనిట్ ద్వారా ఒక పేషెంట్ కు పది నుండి 20 సార్లు డయాలసిస్ చేయడం జరుగుతుందన్నారు. జూబ్లీహిల్స్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రి లో చిన్నపిల్లలకు గుండె ఆపరేషన్లు ఉచితంగా చేయడం జరుగుతుందని, మరికొన్ని ప్రైవేటు ఆసుపత్రులలో కన్నతల్లి కడుపులో ఉన్న పిండం ఎదుగుదల ఎలా ఉంటుందో తెలిపే అధునాతన పరికరాలతో టెస్ట్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి, క్లబ్ జిల్లా అధ్యక్షులు రాంప్రసాద్, ఎండి అనిఫ్ మెహమన్ క్లబ్ భువనగిరి అధ్యక్షులు, గవర్నర్ సింగమైన నర్సింగ్ యాదవ్ , న్యూ క్లబ్ చైర్మన్ యెంపల్ల బుచ్చిరెడ్డి , అసిస్టెంట్ గవర్నర్ యెంపల్ల వెంకట్ రెడ్డి, మాజీ అధ్యక్షులు సద్ది వెంకట్ రెడ్డి , కార్యదర్శి పిన్నపురెడ్డి సుమంత్ రెడ్డి , సెంట్రల్ క్లబ్ చైర్మన్ గడ్డం జ్ఞాన ప్రకాశ్ రెడ్డి, చైర్మన్ పార్ట్నర్షిప్ గవర్నర్ పక్కీరు కొండల్ రెడ్డి , మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్ , మాజీ ఉప సర్పంచ్ ర్యాకల సంతోష మాజీ వార్డు సభ్యులు , గ్రామ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు. సీసీ కెమెరాలను ప్రారంభించిన అనంతరం ముఖ్య అతిథులకు క్లబ్ డైరెక్టర్, డాక్టరేట్ అవార్డు గ్రహీత ర్యాకల శ్రీనివాస్ శాలువాల తో సత్కరించి మెమొంటో లను అందజేశారు.



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
11-07-2024


# వర్ధన్నపేటలో అంగన్వాడీల భారీ ర్యాలీ

## సిఐటీయు ఆద్వర్యంలో ఎమ్మెల్యే, ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేత









**టైమ్స్ఆఫ్ వార్త - వర్ధన్నపేట:**

వర్ధన్నపేట మండలం కేంద్రంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటీయు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జులై 10న కోర్కెల దినోత్సవాన్ని పురస్కరించుకుని అంగన్వాడీ కార్యకర్తల బృందం వర్ధన్నపేటలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం నుండీ భారీ ర్యాలీగా బయలు దేరి తహసిల్దార్ విజయసాగర్ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అంగన్వాడీలకు జీవో నెంబర్ 10ని రద్దు చేసి, 65 సంవత్సరాలు నిండిన టీచర్లకు రూ. 2లక్షలు, హెల్పర్లకు రూ. 1లక్ష రిటైరమెంట్ బెన్ఫిట్ ఇవ్వాలని, పెన్షన్‌గా జీతంలో సగం ఇవ్వాలని, కనీసవేతనం రూ. 26000 వేల రూపాయలు ఇవ్వాలని, అలాగే ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించగా, దీనిపై స్పందించి, ప్రభుత్వం దృష్టికీ తీసుకెళ్తానని తహసీల్దార్ విజయసాగర్ తెలియజేశారు. అనంతరం వర్ధన్నపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజుకి వినతిపత్రం సమర్పించారు. ఎమ్మెల్యే స్పందించి, మీ డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికీ తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షురాలు టీ.రాజేశ్వరి, జిల్లా సహాయ కార్యదర్శి తుమ్మల సాంబయ్య, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వీరగోని నిర్మల, గౌరవ అధ్యక్షురాలు బి.నిర్మల, ఉపాధ్యక్షురాలు ఇమ్మడి అనిత, ప్రాజెక్టు అధ్యక్షురాలు జే.రేణుక, కె.అరుణ, జి.సత్యవతి, భారతి, జి.స్వరూప, పద్మ, లక్ష్మి, మీనా, సుమారు 300మంది అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ సునీల్ కుమార్ మిఠాయిబండార్ ప్రారంభించిన కళ్లెం



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:**

హయత్ నగర్ విజయవాడ జాతీయ రహదారి ప్రక్కన సూపర్వైజర్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ సునీల్ కుమార్ మిఠాయి బందర్ ను హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. మిఠాయి బండార్ ఏర్పాటు చేసిన సునీల్ కుమార్ కు శుభాకాంక్షలు తెలుపుతూ వ్యాపారంలో రాణించి మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ మాజీ కౌన్సిలర్ కందాల ప్రతాప్ రెడ్డి,బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్,జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్,డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప, బీజేపీ నాయకులు ఠాకూర్ శ్రీను,జిబ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు

**టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:**



వర్ధన్నపేట నియోజకవర్గంలో ఇటీవలి కాలంలో మరణించిన పలు బాధిత కుటుంబాలను బుధవారం ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు పరామర్శించి, ఓదార్చారు. వర్ధన్నపేట మండల కేంద్రానికి చెందిన తోట జనార్ధన్ ఇటీవలి కాలంలో అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఇల్లంద గ్రామంలో ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన రంగు సరోజన, అలాగే పంతిని గ్రామానికి చెందిన బండి నరసమ్మ అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట, ఐనవోలు మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, సమ్మెట మహేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, అప్సర్, అక్బర్, ఇల్లంద, పంతిని గ్రామ పార్టీ అధ్యక్షులు తాల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, మల్లేశం జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## పాక్సో కేసులో ఎడపల్లి వాసి అరెస్ట్...

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

హైదరాబాద్ లోని ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన ఓ మైనర్ బాలికకు వివాహం జరిపించారని వివాహం చేసిన హాజిని ముషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలిలా ఉన్నాయి.. ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన వివాహాలు జరిపించే హాజీ ఇటీవల హైదరాబాద్ లోని ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన ఓ బాలికకు వివాహం జరిపించాడని, అయితే అతడు జరిపించిన వివాహంలో వదువుకు మైనార్టీ తీరలేదని పోలీసుల విచారణలో తేలడంతో ముషీరాబాద్ పోలీసులు పొక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలిసింది. ఈమేరకు మంగళవారం రాత్రి ఎడపల్లి మండల కేంద్రానికి వచ్చిన ముషీరాబాద్ పోలీసులు వివాహం జరిపించిన హాజీని విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకుని వెళ్లినట్లు తెలిసింది.

## ముస్లిం మహిళలూ భరణానికి అర్హులే

(మొదటి పేజీ తరువాయి)..



ఒక భార్య హక్కును సూచించే పూర్వపు కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సిఆర్‌పిసి) సెక్షన్ 125 ముస్లిం మహిళలు అందరికీ వర్తిస్తుందని బెంచ్ తెలిపింది. సర్వోన్నత న్యాయస్థానం మహమ్మద్ అబ్దుల్ సమద్ పిటిషన్‌ను కొట్టివేసింది. భరణం మంజూరు చేస్తూ కుటుంబ న్యాయస్థానంజారీ చేసిన ఉత్తర్వు విషయంలో జోక్యానికి నిరాకరించిన తెలంగాణ హైకోర్టు తీర్పును సమద్ సవాల్ చేశారు. విడాకులు పొందిన ముస్లిం మహిళకు సిఆర్‌పిసి సెక్షన్ 125 కింద భరణానికి అర్హత లేదని, 1986 చట్టం నిబంధనలను అమలు చేయవలసి ఉంటుందని సమద్ వాదించారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది వాసిమ్ ఖాద్రి వాదనను విన్న అనంతరం బెంచ్ తన తీర్పును ఫిబ్రవరి 19న రిజర్వ్ చేసింది. సిఆర్‌పిసి సెక్షన్ 125తో పోలిస్తే 1986 చట్టం ముస్లిం మహిలకు మరింత ప్రయోజనకారి అని ఖాద్రి వాదించారు. సమద్ తాను విడాకులు ఇచ్చిన భార్యకు మధ్యంతర భరణం చెల్లించాలన్న కుటుంబ న్యాయస్థానం ఆదేశాన్ని హైకోర్టు నిరుడు డిసెంబర్ 13న తోసిరాజనలేదు. కానీ పిటిషన్ తేదీ నుంచి చెల్లించవలసిన మొత్తాన్ని నెలకు రూ. 20 వేల నుంచి రూ. 10 వేలకు హైకోర్టు తగ్గించింది. తాము 2017లో పర్సనల్ చట్టాల ప్రకారం విడాకులు పొందామని, ఆ మేరకు విడాకుల సర్టిఫికేట్ కూడా ఉందని, కానీ దానిని కుటుంబ న్యాయస్థానం పరిగణనలోకి తీసుకోకుండా మధ్యంతర భరణం చెల్లించాలని ఆదేశించిందని సమద్ హైకోర్టు ముందు వాదించారు. హైకోర్టు ఉత్తర్వుతో విభేదించిన సమద్ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

## పంద్రాగస్టులోపు రుణమాఫీ చేస్తాం

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రైతులకు శుభవార్త అందించారు. రైతు రుణమాఫీపై ఆయన కీలక ప్రకటన చేశారు. ఆగస్టు 15వ తేదీ లోపు రూ. 2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామని రేవంత్ రెడ్డి మరోసారి రైతులకు ధీమా ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ముందు నుంచి ఇదేమాట చెబుతున్నానని, రైతులకు రుణమాఫీ పూర్తి చేసే వరకు ఇదే మాట మీద ఉంటానని ఆయన వెల్లడించారు. దీనిపై మరో రెండ్రోజుల్లో రుణమాఫీ విధి,విధానాలను ప్రకటించుతామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రైతు రుణమాఫీ అమలు కోసం అధికారులు మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నారని ఆయన చెప్పుకొచ్చారు. మార్గదర్శకాలు ప్రకటించిన వాటికి అనుగుణంగా అర్హుల జాబితాను సిద్ధం చేస్తామన్నారు. ఇక రైతుల రుణాలు మాఫీ చేయడానికి రోజులే మిగిలుందని రోజుల వ్యవధిలోనే ఇది జరిగిపోతుందని ఆయన తెలిపారు. అలాగే రుణమాఫీ కోసం 32 వేల కోట్ల రూపాయలు అవసరమవుతాయని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇందులో రూ. 10 వేల కోట్లను సిద్ధం చేశామని ఆయన ట్విట్టర్ వేదికగా తెలిపారు.

## భూసేకరణలో మానవీయత ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)..



మార్చుకోవాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులు కోరుతున్నారని చెప్పారు. దానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదన్నారు. జాతీయ రహదారిగానే దానిని కొనసాగించాలని మంత్రి తుమ్మల అభిప్రాయపడ్డారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియోకాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ నాగ్‌పూర్-విజయవాడ కారిడార్‌లో భాగంగా నిర్మిస్తున్న రహదారిలో పెద్ద గ్రామాలున్న చోట సర్వీసు రోడ్లు నిర్మించాలని సూచించారు. రైతులు పొలాలకు వెళ్లేందుకు వీలుగా అవసరమైన చోట్ల అండర్‌పాస్‌లు నిర్మించాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులను కోరారు. ఈ అంశాన్ని పరిశీలిస్తామని ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్టు సభ్యుడు అనిల్‌చౌదరి బదులిచ్చారు. జాతీయ రహదారుల వెంట రైతుల వాహనాలు, రైతులు వినియోగించుకునేలా మట్టి(గ్రావెల్) రోడ్లు నిర్మించాలనే ప్రతిపాదన ప్రస్తావనకు వచ్చింది. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్టు సభ్యుడు అనిల్‌చౌదరి తెలిపారు. మట్టి రోడ్లు నిర్మించడం వలన రైతులకు ఉపయోగపడడంతో పాటు భవిష్యత్తులో రహదారి విస్తరణకు ఇబ్బందులు ఉండవని సీఎం అభిప్రాయపడ్డారు.

### 'సమన్వయంతో ముందుకు సాగండి'

ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల, విజయవాడ-నాగ్‌పూర్ కారిడార్ రహదారులకు సంబంధించి అటవీశాఖ భూముల బదలాయింపు సమస్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దష్టికి అధికారులు తెచ్చారు. దీనికి సీఎం స్పందిస్తూ అటవీ భూములకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూములు కేటాయించాలని నిజామాబాద్, మంచిర్యాల, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లకు సూచించారు. ఈ విషయంలో రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములను అటవీ శాఖకు బదలాయించి అటవీ శాఖ భూములను తీసుకొని రహదారుల నిర్మాణానికి ఉన్న ఆటంకాలను తొలగించాలని సీఎం సూచించారు. వివిధ శాఖల పరిధిలోని యుటిలిటీస్ తొలగింపునకు సంబంధించి చెల్లింపులు వేగవంతం చేయాలనీ, ఏవైనా సమస్యలుంటే ఎన్‌హెచ్ఏఐతో సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్ -మన్నెగూడ రహదారి పనులు సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. అందుకు ఎన్‌హెచ్ఏఐ అధికారులు అంగీకరించారు.

### రెండు నెలల్లో హైదరాబాద్-విజయవాడ విస్తరణ పనులు

హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి ఆరు వరుసల విస్తరణ పనులకు భూసేకరణ పూర్తయిన నేపథ్యంలో వెంటనే పనులు చేపట్టాలని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్టు మెంబర్ అనిల్‌చౌదరిని కోరారు. రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామని ఆయన ఇందుకు బదులిచ్చారు. సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ఓఎస్డీలు వి.శేషాద్రి, మాణిక్‌రాజ్, చంద్రశేఖర్‌రెడ్డి, షానవాజ్ ఖాసిం, మౌలిక వసతుల సలహాదారు కె.ఎస్ శ్రీనివాసరాజు, ఎన్‌హెచ్ఏఐ ప్రాంతీయ అధికారి రజాక్, పీసీసీఎఫ్ డోబ్రీయల్, ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన, సంయుక్త కార్యదర్శి హరీష్, మెదక్, యాదాద్రి భువ నగిరి, సంగారెడ్డి, మంచిర్యాల, పెద్దపల్లి, జయ శంకర్-భూపాలపల్లి, హన్మ కొండ, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, నిజామాబాద్ కలెక్టర్లు పాల్గొన్నారు.

## బాలికపై గ్యాంగ్ రేప్.. కాలువలోకి నెట్టేశారు

**అమరావతి:** ఎనిమిదేళ్ల బాలికపై ముగ్గురు బాలర్లు అత్యాచారం చేసి అనంతరం ఆమెను కాలువలోకి నెట్టేసిన సంఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పగిడ్యాల మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక ఆదివారం సాయంత్రం ఒంటరిగా బాలిక ఆడుకుంటుండగా ముగ్గురు బాలుర్లు బలవంతంగా ఆమెను గ్రామ శివారులోకి తీసుకెళ్లారు. ఆమెపై ముగ్గురు అత్యాచారం చేశారు. ఈ విషయం బయటకు చెబుతుందని భయపడి వెంటనే బాలికను అక్కడ కాలువలోకి నెట్టేసి అక్కడి నుంచి వారు పారిపోయారు. సాయంత్రం కూతురు కనిపించకపోవడంతో ఆమె తల్లిదండ్రులు వెతికారు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## భూసేకరణ గురించి సంబంధిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్



**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**



బుధవారం నాడు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్రంలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, జిల్లాలో రోడ్ల నిర్మాణం, భూసేకరణ గురించి సంబధిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ జిల్లాలో నేషనల్ హైవే నెంబర్ (163) నిర్మాణం కోసం సంబంధిత భూసేకరణ నిమిత్తం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, భూములు కోల్పోతున్న వారితో కలిసి మాట్లాడి ప్రభుత్వం నుండి వచ్చే నష్టపరిహారాన్ని అందించాలని, ఏమైనా సమస్యలు ఉంటే వారితో మాట్లాడి పరిష్కరించి రోడ్ల నిర్మాణం కు ముందుకు వెళ్లాలని, అటవీశాఖ సంబంధిత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికారులతో సమన్వయంతో కలిసి పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు, జిల్లాలో నేషనల్ హైవే (163**G**) గ్రీన్ ఫీల్డ్ హైవే, ఎన్ హెచ్ 365**A**, 930**P**, కు సంబంధించి ఎలాంటి సమస్యలు రాకుండా సంబంధిత అధికారులు స్థలం అందించే రైతులతో మాట్లాడి హైవే నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారికి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, జిల్లా ఫారెస్ట్ అధికారి బి.విశాల్, మహబూబాబాద్ ఆర్డిఓ అలివేలు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.